# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 08 మే, 2025 | పేజీలు :08




## కల్తీ కల్లు వద్దు.. జీవితమే ముద్దు..

నార్కోటిక్స్ బ్యూరో డిఎస్‌పి పుష్పన్ కుమార్ 3

# పట్టణాభివృద్ధి పనులు కట్టుదిట్టంగా చేపట్టాలి



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మే 20 నాటికి లబ్ధిదారులకు 2బిహెచ్‌కె ఇండ్లు అందించేందుకు సన్నద్ధం చేయాలి

తడి చెత్త, పొడి చెత్త సేకరణపై విస్తృత ప్రచారం కల్పించాలి

పట్టణంలో ఆస్తి పన్ను రూ.6 కోట్లకు పెంచుకునేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే పట్టణ అభివృద్ధి పనులను కట్టుదిట్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సీవరేజి లైన్ మొదలగు మౌలిక వసతుల తరువాయి 2లో...

# రైతులు ఆందోళన చెందవద్దు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు అర్థమయ్యేలా చెప్తే

బిజెపి, బిఆర్‌ఎస్ వక్రీకరించి ప్రచారం

తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం

బండి సంజయ్, కెటిఆర్ చేసిన మాటలను ఖండించిన ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు అర్థమయ్యేలా చెప్తే దానిని బిజెపి బిఆర్ఎస్ వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి సమావేశం నిర్వహించి, కేటిఆర్, బండి సంజయ్ మాట్లాడిన మాటలను ఖండించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే గత అసెంబ్లీ సమావేశంలో చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా దుబార ఖర్చు చేయకుండా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు పోతున్నామని తరువాయి 2లో...

## పాఠశాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష



2 లో

## కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు

గ్రామ స్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు కమిటీలు

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

## ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** జిల్లాలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య లేకుండా నిరంతరం త్రాగు నీటివి అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని రెబ్బెన మండలం కైర్ గాం గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్లు లేనప్పటికీ గ్రామంలో 2 ప్రభుత్వ తాగునీటి బావులు, 2 చేతిపంపులతో పాటు ప్రతి నివాసానికి వ్యక్తిగత బావులు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో మిషన్ భగీరథ పథకంలో నల్ల కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటిని అందించడం జరుగుతుందని, నల్ల కనెక్షన్ లేని ప్రాంతాలకు నీటి ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటిని నిరంతరం సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో సహజనీటి వనరులు తరువాయి 2లో...

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన అవసరం

గంగాధర ఇన్‌చార్జి ఎస్ఐ స్వాతి




**ప్రజాపక్షం/గంగాధర:** సైబర్ నేరాల పట్ల ప్రజలు, విధ్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గంగాధర ఎస్‌హెచ్‌వో ఎస్సై స్వాతి సూచించారు. బుధవారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో సైబర్ జాగృక్తా దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటిపి, ఓఎల్ఎక్స్, పేటిఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను తరువాయి 2లో

# కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు

### సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తాం

### గ్రామ స్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు కమిటీలు

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** కష్టపడి పని చేసే వారికి పార్టీ పదవులు లభిస్తాయని పెద్దపెల్లి ఎమ్మెల్యే చిత్తుకుట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన జిల్లాల్లోని మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో బుధవారం సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, సంగీతం శ్రీనివాస్ పరిశీలకులుగా హాజరయ్యారు. జాతీయ, రాష్ట్ర పార్టీ నియమావళి మేరకు గ్రామ, మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకంపై పరిశీలకులు వివరించారు. జిల్లాల్లో ప్రశాంతంగా మంత్రి శ్రీధర్ బాబు ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేస్తామని డీసీసీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ తెలిపారు. ఈసందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ మొదట గ్రామ స్థాయి కమిటీలను ఎన్నిక చేసి మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని, తద్వారా మెజారిటీ కార్యకర్తల అభిప్రాయం మేరకు పార్టీకి సమయం కేటాయించి పని చేసేవారిని ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు సజావుగా కమిటీల నియామకం పూర్తి చేస్తామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో బలమైన నాయకులను కమిటీల్లో ఎన్నిక చేస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి సులువుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అలంకార ప్రాయంగా పదవులను అంటిపెట్టుకునేవారికి అవకాశాలు రావని, కష్టపడితేనే కార్యకర్తల అభిమానం చూరగొని పదవులు దక్కించుకుంటారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్తాగత ఎన్నికలు రాష్ట్రానికి ఆదర్శంగా నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, రామిడి తిరుపతి రెడ్డి,గండు సంజీవ్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, దాన్నాయక్ దామోదర్ రావు, ఆరె సంతోష్,పట్టణ మండల పార్టీ అధ్యక్షులు,భూషణవేనా సురేష్ గౌడ్, కదర్ల శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, చీలిక సతీష్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, గజావేనా సదయ్య, బొజ్జ శ్రీనివాస్, వివిధ అనుబంధ సంఘాల అద్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, యూత్ కాంగ్రెస్ , NSUI మరియు కార్యదర్శులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/చందుర్తి :** మండల కేం ద్రంలోని సాయిబాబా ఆలయంలో బుధవారం నిర్వహించిన వార్షికోత్స వ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి సంవత్సరం మే 7 వ తేదీన ఆలయ వార్షికోత్సవాన్ని పుల్లూరి భూమయ్య కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పుల్లూరి భూమయ్య కుమారుడు మల్లేశం దంపతులు హోమం, సత్యనారాయణ స్వామి పూజ కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## రైతులు ఆందోళన చెందవద్దు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటి, స్కిల్ యూనివర్సిటిలు పెడితే బిఆర్ఎస్ బిజెపి వాట్సప్ యూనివర్సిటి లు ఏర్పాటు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వాళ్ల తీరు బహార్ షేర్వాణీ అందర్ పరేషానీ అన్నట్లు ఉందని విమర్శించారు. కాళేశ్వరం పేరిట తెలంగాణ సంపదను దోచుకున్నారని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో కూడా ప్రభుత్వం ఆరోపణలు చేశారని ఖండించారు. బండి సంజయ్ కేంద్రం నుండి రాష్ట్రానికి నిధులు తీసుకొచ్చి మాట్లాడాలన్నారు. బండి సంజయ్ మంగళవారం ఎల్లారెడ్డిపేటలో కేంద్ర మంత్రిగా మాట్లాడిన మాటలు శోభనీయమని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వర్షానికి తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజు, నాయకులు గడ్డం నర్సయ్య, బొప్ప దేవయ్య, నేరేళ్ల శ్రీకాంత్ గౌడ్, వంగ మల్లేశం, భాను, రవి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధి పనులు కట్టుదిట్టంగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగు నీటి సరఫరా పకడ్బందిగా ప్రతి ఇంటికి జరుగుతుందో లేదో పరిశీలించి 15 రోజులలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి లబ్దిదారుని పేరు పై విద్యుత్ మీటర్ కనెక్షన్ ఇవ్వాలని, మే 20 నాటికి లబ్ధిదారులకు ఇండ్లు అందించేందుకు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి 2 బీ.హెచ్.కే ఇంటికి పైప్ లైన్ ద్వారా త్రాగు నీరు అందాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద 25 కిలో మీటర్ల పైప్ లైన్, 3 ట్యాంకులు, 2 వేల ఇండ్లకు కనెక్షన్ మంజూరు జరిగిందని , వీటిని సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పట్టణంలో చేపట్టిన సిసి రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనుల పై నివేదిక అందించాలని అన్నారు.రాబోయే 10 సంవత్సరాలలో పట్టణ ప్రగతిని అంచనా వేస్తూ ప్రతి రోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్ సూచించారు.వేసవి కాలంలో పట్టణంలో ఎక్కడా కూడా త్రాగు నీరు ఇబ్బంది రావద్దని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకొవాలని కలెక్టర్ సూచించారు. మే చివరి నాటికి పెద్దపల్లి పట్టణంలో ఎక్కడా డార్క్ స్పాట్ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.పెద్దపల్లి టౌన్ లో కమర్షియల్ కార్యకలాపాలు జరుగుతున్న భవనాలు, ప్రజల నివాసాల నుంచి వసూలు చేసే ఆస్తి పన్నును సమీక్షించుకోవాలని, సంవత్సరానికి కనీసం 6 కోట్ల రూపాయల ఆస్తిపన్ను వసూలు జరిగేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో ఉన్న లేఔట్ ప్రతిపాదనల పై కలెక్టర్ చర్చించారు. పట్టణంలో ఎక్కడా కూడా అక్రమ లేఔట్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాలిటీ నుంచి తీసుకున్న అనుమతి కంటే అధికంగా ఫ్లోర్ నిర్మించే వారి పై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు.పారిశుధ్య నిర్వహణ పై కలెక్టర్ సమీక్షిస్తూ, తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం పై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. డిసెంబర్ 31 వరకు 100% సెగ్రిగేషన్ సాధ్యం కావాలని అన్నారు. ప్రజల ముందే చెత్త వెసి తడి చెత్త, పోడి చెత్త వేరు చేయడంలో మున్సిపల్ సిబ్బంది పడుతున్న ఇబ్బందులను చూపించాలని వేరు వేరుగా చేసి మున్సిపల్ సిబ్బందికి అందించే ప్రజలను సన్మానించాలని అన్నారు.పట్టణంలో ఎక్కడా విద్యుత్ 3వ వైర్ లేకుండా ఉండటానికి వీలు లేదని అన్నారు. పట్టణంలో 3వ విద్యుత్ వైర్ పెండింగ్ ఉన్న చోట్ల వెంటనే చేపట్టాలని అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ అధికారులతో విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏ ఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులో ఉన్నాయని, ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య లేదని తెలిపారు. ఆసిఫాబాద్ మండలంలో సైతం ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 1138 హ్యాబిటేషన్లకు గాను 40, 50 మినహా అన్ని ప్రాంతాలకు త్రాగునీటిని అందించడం జరుగుతుందని, ఆ ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పాఠశాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ పాఠశాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులు, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనుల పురోగతి వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మాడల్ స్కూల్స్, గురుకులాలు, జడ్పి ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అదనపు తరగతులు, సైన్స్ ల్యాబ్ నిర్మాణం, కాంపౌండ్ వాల్ వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రామగుండం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిన్నోవేషన్ పను లు పూర్తి చేయాలని అన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం క్రింద గోదావరిఖని పీజీ కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు టెండర్ ఒప్పందం పూర్తి చేసుకుని మే 20 నాటికి పనులు ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో చేపట్టిన చిల్డ్రన్ హోమ్ నిర్మాణంలో పురోగతి సరిగ్గా లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత సమయంలో పనులు పూర్తయ్యేలా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈ టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి అనితా శింగనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తె మెట్టెలు వితరణ



**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామంలో నిరుపేదైన మూడు కుటుంబాలకు చెందిన ఆడపడుచు వివాహాలకు చిట్టినేని మాధవి వెంకటేశ్వర్ రావు దంపతులు పుస్తె మట్టెలు అందించగా, వీరితో పాటు ఎంపిపి జనగామ శరత్ రావు, చీటి జితేందర్ రావు, కల్వకుంట్ల ప్రసాద్ రావు, నరేందర్ రావు, వారికి ఆర్థిక సహాయం అందించగా, గ్రామా మాజీ సర్పంచ్ సడిమెల సుజాత ఎల్లం, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, చిట్నేని శ్రీనివాస్ రావు, చేతుల మీదుగా నూతన వధువరులకు అందజేశారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన అవసరం

(మొదటి పేజీ తరువాయి)

అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. ఇంటర్నెట్‌ను పరిమితికి మించి వాడకూడదన్నారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులు కాజేస్తున్నారన్నారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయమాలు చెబుతూ బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని, ఇతర త్రాల ఆశచూపి ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎరవేస్తారని, అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించరాదని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## సిరిసిల్లలో కాసం ఫ్యాషన్స్‌ను ప్రారంభించిన నటి అనసూయ

**ప్రజాపక్షం /రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సిరిసిల్లలో జబర్దస్త్ ఫేం, నటి అనసూయ సందడి చేసింది. తన స్టెప్పులతో అభిమానులను ఆకట్టుకుంది. బుధవారం గాంధీ చౌక్‌లో కాసం నమ శివయ్య, కాసం మల్లిఖార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాసం ఫ్యాషన్స్ 17వ స్టోర్‌ను అనసూయ ప్రారంభించారు. ప్రారంభ ఆఫర్లు సిరిసిల్ల జిల్లాలోని కస్టమర్లు వినియోగించుకోవాలని తెలిపారు. గర్ల్స్, కిడ్స్, మెన్స్, పార్టీ వియర్స్, రెగ్యులర్ వియర్స్‌ఎత ఉంటాయని కాసం ఫ్యాషన్స్ అంటేనే నాణ్యత నమ్మకం అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో కాసం ఫణి, సాయి కృష్ణ, ఎంసాని ప్రవీణ్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సెయింట్‌పాల్స్‌లో ఏరో మోడలింగ్ వర్క్‌షాప్ ప్రారంభం

**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలో మొదటిసారిగా నిర్వహిస్తున్న ఏరోమోడలింగ్ వర్క్‌షాప్ బుధవారం స్థానిక వావిలాలపల్లిలోని సెయింట్‌పాల్స్ హైస్కూల్‌లో ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు లీనా ప్రియదర్శిని, చైర్మన్ రాజ్‌కుమార్‌లు ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్‌లో విధ్యార్థులు ఆర్‌సి ప్లేన్ (రిమోట్ కంట్రోల్ విమానం) నిర్మాణం, ఆడింపు విధానాలు, ప్రాథమిక ఏరోడైనమిక్స్‌ను ప్రాక్టికల్‌గా నేర్చుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల పరిశోధనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహమిచ్చే విధంగా ఈ శిక్షణ రూపకల్పన చేయబడిందని తెలిపారు. ప్రస్తుతం వర్క్‌షాప్ అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, ఆసక్తిగల వారు తక్షణమే నమోదు చేసుకోవాలని తెలిపారు.



## ఆర్యవైశ్య యువజన సంఘం అన్నదానం

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్యుల ఇలవేల్పు దేవత వాసవి కన్యక పరమేశ్వరి జయంతిని పురస్కరించుకొని.బొల్లం ఆంజనేయులు నాగరాణిల పెళ్లిరోజు సందర్భంగా వారి సహకారం తో అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగింది అని యువజన సంఘం అధ్యక్షులు కాసనగొట్టు వినయ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘ సభ్యులు సెక్రటరీ పాంపటి శ్రీకాంత్,సాయిశివ, రాజు కుమార్,సాయివర్మ మరియు ఆర్య వైశ్యులు రావికంటి రాజు, చిట్టిమల్ల రవి, పైడా నరేందర్, కటకం సత్యనారాయణ బొల్లం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనాన్ని అందించాలి



### క్యాంటీన్‌ను సందర్శించి భోజనం చేసిన డిఆర్‌డిఒ కాళిందిని

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** సమీకృత కలెక్టరేట్‌లో మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈశ్వరా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను డిఆర్‌డిఒ కాళిందిని సందర్శించి క్యాంటీన్‌లో భోజనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్యాంటీన్ భోజనం రుచికరంగా ఉన్నదని, కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు మరియు కలెక్టరేట్ సిబ్బందికి అందుబాటు ధరలలోనే రుచికరమైన భోజనం అందించాలని క్యాంటీన్ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని క్యాంటీన్ నిర్వాహకులకు సూచించారు.

## గీత కార్మికుడికి ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర మండలం లక్ష్మి దేవిపల్లి గ్రామానికి చెందిన పొన్నం శ్రీనివాస్ గౌడ్ కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి కాలు జారి కింద పడి గాయాలు కావడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం బాధితుడిని పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ తిరుమల రావు, మండల కాంగ్రెస్ నాయకులున్నారు.

# కల్తీ కల్లు వద్దు... జీవితమే ముద్దు...

### నార్కోటిక్స్ బ్యూరో డిఎస్‌పి పుష్పన్ కుమార్

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** కల్తీ కల్లు, మాదక ద్రవ్యాల వినియోగంతో యువత నిర్వీర్యంగా మారుతుందని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డిఎస్‌పి పుష్పన్ కుమార్ అన్నారు. ఆర్మూర్ మండలంలోని చేపూర్ గ్రామంలో బుధవారం సదరు శాఖ ఆద్వర్యంలో కల్తీ కల్లు, మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహం నుంచి మహారాజ వీధి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ కల్తీకల్లు, మాదక ద్రవ్యాలను వినియోగిస్తు యువత నిర్వీర్యం అవుతుందని అన్నారు. తక్కువ డబ్బుతో ఎక్కువ కిక్కు వస్తుందని ఆశతో విటిని వినియోగిస్తున్నారని, దీంతో చిన్న వయసులోనే అనారోగ్యాలకు గురై, కుటుంబాల గురించి యోచించే విచక్షణ కోల్పోవడంతో కుటుంబాలు ఛిన్నాభిన్నమవు తున్నాయని అన్నారు. పలు ప్రాంతాల్లో అందిన సమాచారం, సర్వేల మేరకు కల్తీకల్లుతో పాటు గంజాయి వినియోగానికి యువత బలవుతుందని గుర్తించి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ వారిచే అనంతరం ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్మూర్ ప్రాంతంలో పలువురు రోజువారి కూలీచేసుకొని జీవితాలు గడుపు తున్నారని, ముఖ్యంగా నిరుపేదలు, కూలీ పనిచేసుకు నేవారు కల్తీ కల్లు సేవనానికి, మాదక ద్రవ్యాల వినియో గానికి దూరంగా ఉండాలన్నారు. మన పిల్లలకు మనమే గుల్పారం కల్లు అలవాటు చేయిస్తున్నామని అది మాను కోవాలని, మన పిల్లలను మనమే ఒక కంట కని పెట్టు కుంటు ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల ను సరైన మార్గంలో పెంచడానికి ప్రయత్నం చేయాలని ఆయన తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కల్లు బట్టీల దగ్గరికి చిన్నపిల్లలను పంపొద్దని సూచించారు. అలాగే మచ్చర్ల, చేపూర్, పెర్కిట్, మామిడిపల్లి గ్రామాలలో కూడా అవగాహన సదస్సులు నిర్వహించారు. కార్యక్ర మంలో ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ అంజిత్‌రావు, ఆర్మూర్ మండ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి, గ్రామ విడిసి అధ్యక్షుడు సారంగి శ్రీకాంత్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కీర్తన, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆనవాల, ఉమెన్ అండ్ చైల్డ్ డిపార్టుమెంట్ జ్యోత్స్న, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ పౌరులను వెనక్కి పంపించాలి

### బిజెపి మండల అధ్యక్షుడు చెవులమద్ది శేఖర్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు చెవుల మద్ది శేఖర్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ ,బంగ్లాదేశ్ నుండి వచ్చి ఇక్కడే నివాసం ఉంటున్న వారి వివరాలను సేకరించి వెంటనే దేశం నుండి పంపించాలని స్థానిక తహసిల్దార్ వరందన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫహాల్గం సంఘటన ఒక క్రూరమైన ఘటనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ఘటన తర్వాత ఉగ్రవాద చర్యకు ప్రతి చర్యగా పాకిస్తాన్‌కు సంబంధించిన అన్ని దౌత్య విషయాలను భారత ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. మండలంలోని పాకిస్తాన్ పౌరుల వివరాల సేకరణ, వారిని వెనక్కి పంపే ప్రక్రియ వేగవంతం చేయాలని తహసీల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కోట తిరుపతి ,సిద్దుల రాజేశం, ముత్యాల స్వామి, తిరుపతి ,ఎనగందుల రమేష్, బిజెవై ఎమ్ మండల అధ్యక్షులు లక్కాకుల వెంకటేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సంగెం కళ్యాణ్ , బీజేవైఎం ప్రధాన కార్యదర్శి దూస ప్రశాంత్,తొగిటి శ్రవణ్ కుమార్, అజయ్,అనిల్ రంజిత్ పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ విజయంపై బిజెపి హర్షం



### జిల్లావ్యాప్తంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** పహల్గాంలో ఉగ్రవాదుల పైశాచిక చర్యకు భారత్ ధీటైన స్పందనకు శ్రీకారం చుట్టిందని, పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో మెరుపు దాడుల చేసి దేశ సత్తా చాటిన ఇండియన్ ఆర్మీకి, ప్రధాని మోడీ దార్శనిక నాయకత్వానికి బిజెపి కరీంనగర్ జిలా పక్షాన సెల్యూట్ చేస్తున్నామని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పేరిట భారత ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాల లక్ష్యంగా దాడులు ప్రారంబించి విజయం సాధించిన నేపథ్యంలో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు ప్రార్థనలు నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఇల్లందకుంట శ్రీసీతారామ చంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సంధర్బంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత భారతీయుల రక్తం మరిగిపోయిందన్నారు. ఉగ్రదాడికి బారత సైన్యం ప్రతీకారం తీర్చుకుందని, మన నేలపై దాడి చేస్తే శాంతికి విఘాతం కలిగిస్తే పరిణామాలు ఎలా ఉంటాయో దాయాది దేశానికి, ఉగ్రమూకలకు తెలిసి వచ్చేలా ఆపరేషన్ సిందూర్ పేరిట చేపట్టిన మెరుపు దాడులతో సమాధానం చెప్పిందన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరిట చేపట్టిన మెరుపుదాడులు పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా జరిగాయన్నారు. పాకిస్తాన్, పిఓకే లోడింగ్ 9 ఉగ్రస్థావరాలపై భారత బలగాలు దాడి చేసి ధ్వంసం చేశాయని తెలిపారు. ప్రధానంగా జేషే మహమ్మద్, లష్కరే తోయిబా, హుజ్బుల్ ఉక్రమూకలు, ఆయా సంస్థల హెడ్ క్వార్టర్స్‌పై భారత సైన్యం విరుచుకుపడి మెరుపు దాడులు చేసిందన్నారు. పాక్ రాడార్లకు దొరకకుండా కేవలం టెర్రర్ క్యాంపులను టార్గెట్ చేసి దాడులు నిర్వహించిందని పేర్కొన్నారు. పాక్ ఆర్మీ, సామాన్య ప్రజానీకానికి ఇబ్బంది లేకుండా ఖచ్చితమైన ఉగ్రవాదుల శిబిరాల టార్గెట్లతో అర్ధరాత్రి 1.28 గంటలకు మొదలైన ఆపరేషన్ సిందూర్ 9 చోట్ల జరిపిన దాడుల్లో వందమంది టెర్రరిస్టులు హతమయ్యారని తెలిపారు. న్యాయం గెలిచిందని, ఉగ్రవాదులకు, పాకిస్తాన్‌కు ప్రపంచానికి భారత సత్తా ఏంటో తెలిసి వచ్చిందన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయని, సోషల్ మీడియా వేదికగా మేరా భారత్ మహాన్, జైహింద్ అని మద్దతు తెలియజేస్తున్నారని చెప్పారు. ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, ఆకుల రాజేందర్, సంపత్‌రావు, రాంబాబు, షపి, దేవేందర్, విజయ్, సమ్మయ్య, దుర్గయ్య, సాయిరెడ్డి, చుక్కల్ రెడ్డి, గోపాల్, సతీష్ తదితరులున్నారు.



## గురుకులంలో సీట్ సాధించిన విద్యార్థులను అభినందించిన ఎంఇఒ

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని జిల్లెల్లపల్లి పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును బుధవారం మండల విద్యాధికారి హరి ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు ఈ కార్యక్రమన్ని విద్యార్థులందరూ చక్కగ ఉపయోగించుకోవాలన్నరు.వాలంటీర్లు ఆటలు, ఇంగ్లిష్, గణితం, తెలుగు, చిత్రాలేకనంలో మెలకువలు నేర్పిస్తారు అని చెప్పారు.ఇటీవల విడుదలైన గురుకుల ఫలితాలలో సీట్ సాధించిన 6గురు విద్యార్థులు శ్రీనిధి,రిచిత,రిత్విక్, అరుణ్, అభినాష్,కార్తీక్ లను ప్రధానోపాధ్యాయులు కుల్ల రాజేందర్ లను మండల విద్యాధికారి హరిప్రసాద్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మంపల్లి ప్రధానోపాధ్యుడు దుస మల్లయ్య, వాలంటీర్ మమత పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు నాయకుల శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలంలోని బిఆర్‌ఎస్ కార్యకర్తలు ఒక రోజు ముందుగా గంగుల కమలాకర్ నివాసంలో కలిసి పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, దుర్శేడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు, నగునూరు మాజీ సర్పంచ్ శ్రీధర్ తదితరులున్నారు.

## విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రజనీకాంత్ డిమాండ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలకు విధ్యార్థులు సిద్దం కావాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రజనీకాంత్ పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్‌లో భారత విధ్యార్థి ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆద్వర్యంలో జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రజనీ కాంత్ హాజరై మాట్లాడారు. జిల్లాలో కాలేజీ కమిటీ నుంచి అనేక పోరాటాలు చేస్తూ జిల్లా కార్యదర్శిగా పనిచేసి ఖమ్మంలో జరిగిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదో మహాసభలలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు. కరీంనగర్‌లో అనేక ఉద్యమాలలో పాల్గొని విజయాలు సాధించిన అనుభవాలు ఉన్నాయన్నారు. ఈ మహాసభలలో 22 తీర్మాణాలు చేసి భవిష్యత్తు విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలకు విధ్యార్థులు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు మొదటి సారిగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన సంధర్బంగా రజనీకాంత్‌ను ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు కంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్, సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్, బోగేష్, జిల్లా కమిటీ సభ్యులు మానస, రాకేష్, సందేశ్, దీక్షిత్ తదితరులున్నారు.

# 'ఆపరేషన్ సిందూర్'తో బదులిచ్చిన ఇండియన్ ఆర్మీ

సిందూరాన్ని తొలగించిన ఉగ్రవాదాన్ని
కూకటివేళ్లతో పెకిలించాలి
బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి
శ్రీనివాస్ గౌడ్



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : పహల్గాంలో ఉగ్రవాదులు చేసిన దాడితో భారతీయుల రక్తం మరిగిందని, భారతీయ మహిళల నుదుట సిందూరాన్ని తొలగించిన ఉగ్రవాదులకు 'ఆపరేషన్ సిందూర్' తో ఇండియన్ ఆర్మీ ధీటుగా బదులిచ్చిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఉగ్రమూకల పీచమణిచేలా భారత ఆర్మీ మెరుపు దాడులు చేయడాన్ని స్వాగతిస్తూ ఆపరేషన్ సిందూర్ దేశానికే గర్వకారణమన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ ఆర్మీ చేపట్టిన మెరుపుదాడుల్లో విజయం సాధించిన నేపధ్యంలో బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలోగల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పహల్గామ్ దాడి జరిగిన 15 రోజుల తర్వాత భారతదేశం ప్రతీకారం తీర్చుకుందన్నారు. ఆపరేషన్ సింధూర్ పరిపూర్ణంగా విజయం సాధిస్తుందన్నారు. బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, బిజెపి నార్త్ జోన్ ప్రెసిడెంట్ పొదం శివరాజ్, ఈస్ట్ ప్రెసిడెంట్ అవదుర్తి శ్రీనివాస్, చిట్టిబాబు, మాసం గణేష్, రాము బత్తిని మహేష్ గౌడ్, పైడి ప్రసాద్, ఆవునూరి భరత్, కొలిపాక అరవింద్, గడ్డం సందీప్, నిఖిల్, మధు తదితరులున్నారు.



## వైభవంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

ప్రజాపక్షం/ముత్తారం : శ్రీ వాసవి కన్యక పరమేశ్వరీ జయంతి సందర్భంగా ముత్తారం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో సతీసమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండలంలోని ముత్తారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యుడు అమరేందర్ రావు తో కలిసి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గడ్డం శ్రీధర్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు,మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గడ్డం శ్రీధర్, మండల వైద్యాధికారి అమరేందర్ రావు,ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అనంతుల సంతోష్, ఉపాధ్యక్షుడు లింగ ఉమా శంకర్, సభ్యులు ఎల్లంకి సత్యనారాయణ ,బీరవెల్లి మురళీధర్, మల్యాల వెంకట రాజం, కోటగిరి మారుతి, కోటగిరి అంజి ప్రసాద్, ఎల్లంకి రాజు, కోటగిరి సంతోష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం



ప్రజాపక్షం/ వేములవాడ : వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ఎల్లమ్మ జాతరకు బుధవారం వేములవాడ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, సీనియర్ నాయకులు మ్యాకల రవి, ఆర్ సి రావు, హరికృష్ణ, కట్ట తిరుపతి, రాజిరెడ్డి, పరశురాములు, శ్రీనివాస్, రెడ్డవేని పరుశరాములు, బండారి శ్రీనివాస్, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో వాసవీ మాత జయంతి వేడుకలు



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్యులు వాసవి కన్యకా పరమేశ్వరి మాతను వేడుకున్నారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి కన్యకా పరమేశ్వరి ఏడవ వార్షికోత్సవ వేడుకలు సుల్తానాబాద్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఉప్పర మల్యాల చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు రామయ్య, పోలాస అశోక్, సుబ్రమణ్యం, అంజు, ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ పూజతో ప్రారంభం కాగా హోమం, కుంకుమ పూజలు, అమ్మవారికి పాలాభిషేకం, ఒడి బియ్యం, అమ్మవారి పల్లకి సేవ వేడుకలు ఘనంగా జరిగాయి. హోమం పూజ కార్యక్రమంలో వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి లతా, పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి సత్తెమ్మ, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ లక్ష్మి ,పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు బాదం వాణి శంకర్ , కొల్లూరి జనార్ధన్ వసంత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నగునూరి అశోక్ కుమార్, మాదు రి ప్రసాద్, అయితు రమేష్ , ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి అల్లంకి లింగమూర్తి, పల్లకిషన్, శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, అల్లంకి నందన్న, కొమురవెల్లి (కెబి) శ్రీనివాస్, తోడుపునూరి రాజేంద్రప్రసాద్, పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య యూత్ అధ్యక్షుడు పల్ల అనిల్, వాసవి క్లబ్ అధ్యక్షులు అల్లంకి హరీష్ , సిరిపురం రమేష్, పుల్లూరి రమేష్, రామిడి రవీందర్ పలువురు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తాయాత్ర విజయవంతం చేయాలి



ప్రజాపక్షం/గంగాధర : కరీంనగర్‌లో ఈ నెల 22న నిర్వహిస్తున్న హిందూ ఏక్తాయాత్ర సంబంధిత పోస్టర్‌ను గంగాధర మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ఆవిష్కరించారు. మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, హిందువులు హిందూ ఏక్తాయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వైద రామానుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్, మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తూం నారాయణ, కోల అశోక్, దళిత మోర్చా జిల్లా ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, మండల ఉపాధ్యక్షుడు బొమ్మకంటి రాజిరెడ్డి, వొడ్నాల రాజు, ఆకుల మనోహర్, సర్వ్ శ్రీనివాస్, అర్జ రాజు, దాసరి ఆంజనేయులు, తాళ్ల రాజశేఖర్, గాలిపెల్లి శ్రీనివాస్, పరశురాములు, గుంట రమేష్, దయ్యాల ప్రణయ్, కడపల తిరుపతి, ముదం అనిల్, గుండా అఖిల్, ప్రశాంత్, చిందం ఆంజనేయులు, కట్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

## అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం పరిశీలన



ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : జగిత్యాల రూరల్ మండలంలోని ఎ.ఎం.సి చలిగల్, పిపిసి, మోరపల్లి పిపిసి జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి జగిత్యాల రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్ తో కలిసి బుధవారం రోజున సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా జగిత్యాల పిఏసిఎస్ చైర్మన్ మాట్లాడుతూ మంగళవారం రోజున రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించడం జరిగినదని, రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని చెప్పడం జరిగినది. తూకం వేగవంతం చేయాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు జరిగిన రైతుల యొక్క వివరాలు ట్యాబు నందు వెంటనే వారి యొక్క వివరాలు నమోదు చేయాలని అన్నారు. వారి వెంట అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయి కుమార్, సంఘ కార్యదర్శి గాజెంగి వేణు, సిబ్బంది అజయ్, కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన



ప్రజాపక్షం/ఇల్లందకుంట : ఇల్లందకుంట మండలం బుజునూరు రైతువేదికలో వ్యవసాయ, ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియ ప్రారంభించారు. అందులో భాగంగా ప్రతి రైతు తన ఆధార్ కార్డు, మొబైల్‌నెంబర్ తీసుకుని మండలంలోని రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. పామాయిల్ ,ఇతర ఉద్యాన పంటలలో ఉన్న సబ్సిడీలపై డివిజన్ ఉద్యాన అధికారి మంజువాణి రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాకేష్, లోహియా ఎడబుల్ ఆయిల్ కంపెనీ అధికారి, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలి



ప్రజాపక్షం/చిగురుమామిడి : సామాజిక బాధ్యతగా డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రలో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో రెండవ రోజు ముదిమాణిక్యం, రామంచ, చిన్న ముల్కనూర్, కొండాపూర్ గ్రామాలలో జేఏసీ, ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారుల చైతన్య పాటల అనంతరం జేఏసీ బాధ్యులు ఈ గ్రామాలలో డ్రగ్స్ వల్ల జరిగే అనర్ధాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ ద్యాగల సారయ్య, కార్యదర్శి చెప్యాల ప్రకాష్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్, మాజీ ఉపసర్పంచ్ సొంబారి బాబు, పెసరి రాజేశం, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పూదరి వెంకటేష్, సుధాకర్ పటేల్, లోడీ సంస్థ ప్రతినిధులు ఉప్పల కుమారస్వామి, గాండ్ల పద్మ, జేఏసీ బాధ్యులు డా.ఎదులపురం తిరుపతి, వేముల జగదీష్, తాళ్లపల్లి జగన్, తాళ్లపల్లి ప్రభాకర్, ఎర్ర కార్తీక్, సిసి గంప సంపత్, జగన్ గౌడ్, రమేష్, లక్ష్మారెడ్డి, అచ్చరవి, గాజుల శ్రీలక్ష్మి , అమృత వర్షిణి, పంచాయతీ కార్యదర్శి వేమునూరి సత్యయ్య, బుర్ర ప్రేమలత, తవటం సుజాత తదితరులున్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్

ప్రజాపక్షం/గంగాధర : మండలంలోని పోలీసులు బుధవారం ఉదయం పెట్రోలింగ్ చేస్తుండగా రామదుగు మండలం మోతె వాగు నుంచి ఇసుక నింపుకుని కురిక్యాల గ్రామానికి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఇంచార్జి ఎస్సై స్వాతి తెలిపారు. అనుమతి పత్రాలు చూపించాలని అడగగా వారి వద్ద ఎలాంటి పత్రాలు చూపించకపోవడంతో ట్రాక్టర్ సీజ్ చేసి అక్రమ ఇసుక రవాణాతో సంబంధం ఉన్న నలుగురిని బైండోవర్ చేసినట్లు ఎస్సై స్వాతి తెలిపారు.

## కులగణనపై కేంద్రం నిర్ణయంపై బిసి సంఘం హర్షం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : దేశవ్యాప్తంగా జనగణనతో పాటు సమగ్రకులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ శాలువా కప్పి స్వీట్ తినిపించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ అసెంబ్లీ పంపిన బిల్లును కేంద్రం ఆమోదించేలా చొరవ చూపాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. కులగణనపై సానుకూల వైఖరి ఉంటే తెలంగాణ ప్రభుత్వం పంపిన 42 శాతం బిల్లును ఆమోదించి తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టరూపంలోకి తీసుకురావాలని కోరారు. దేశంలోని సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేసేలా కేంద్రంలో ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని కోరారు. దానికి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా అమలయ్యేలా చూస్తానని హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

## సోషల్ మీడియాతో జాగ్రత్త..!



ప్రజాపక్షం/నేరడిగొండ :దేశంలో ఉన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఎవరైనా దేశభద్రతకు సంబంధించి సోషల్ మీడియా వేదికగా అలజడులు సృష్టించే విధంగా ఆడియోలు వీడియోలు రూపంలో పోస్టులు పెడితే ఇతరులకు ఆ వీడియోలు షేర్ చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీకాంత్,తెలిపారు.ఈ సందర్భంగా యువత విజ్ఞులు సంయమనం పాటించి సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని దేశ భద్రతకు ప్రజలకు విఘాతం కలగకుండా ఉండాలని సూచించారు.

## జొన్న లేపతో పాడి రైతు జాగ్రత్త..!



ప్రజాపక్షం/నేరడిగొండ:మండల వ్యాప్త ంగా రబీ పంటలు పెద్ద మొత్తంలో జొన్న సాగు చేయడం జరిగిన దృష్ట్యా జొన్న కోసిన తర్వాత వచ్చే (లాప)కొత్తగ వచ్చే ఆకులు తినడం వల్ల పాడి పశువులు,మేకలు గొర్రెలు,చనిపోవడం జరుగుతుందని బుధవారం మండల పశు వైద్యాధికారి రాథోడ్ జీవన్,ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జొన్న పంట చేసిన రైతులు వెంటనే దు కులు దున్ని లేప రాకుండా చూడాలని రై తులకు విజ్ఞప్తి చేశారు.జొన్నలాపవచ్చివిషపూరితంగామారకుండాచూడాలనిఅన్నారు .

## బట్టీలు కాల్చడానికి చార్ కోల్,ఉనుకవాడాలి



ప్రజాపక్షం/సారంగాపూర్ :ఇటుక బట్టీలను కాల్చడానికి చార్ కోల్,ఉనుక వాడాలని అటవీ శాఖ డిప్యూటీ ఆర్వో నజీర్ ఖాన్ అన్నారు.బుధవారం సారంగాపూర్ మండలం బీరవెల్లి,ప్యారమూర్ శివారులోని ఇటుక బట్టీలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటుక బట్ట కాల్చడానికి కలపను ఉపయోగించవద్దని సూచించారు.కలప ఉపయోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉగ్రవాదానికి 'ఆపరేషన్ సిందూర్ 'దీటైన జవాబు

### భారత సైన్యానికి సెల్యూట్..
### బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి..



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ ను చేపట్టడం అభినందనీయం.పాకిస్తాను లోని మూడు ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది శిబిరాల్లో దాక్కున్న టెర్రరిస్టులను పెద్దసంఖ్యలో ఆపరేషన్ సింధూర్ ద్వారా హతమార్చిన భారత సైన్యానికి అభినందనలు.పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సిందూర్ ను చేపట్టడం పట్ల దేశప్రజలంతా గర్వపడుతున్నారు.ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేసేలా చర్యలు తీసుకోవాలంటూ సైన్యానికి ఆదేశిచాడం ద్వారా భారత ప్రధాని మోదీ తీసుకున్న సాహసోపేత నిర్ణయం ప్రపంచానికే దిక్సూచిగా నిలవనుంది.భారతీయులకు హాని తలపెట్టాలని చూసే దుష్ట శక్తులను మోదీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని,వాటి అంతు చూస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రధాని మోదీ మరోసారి నిరూపించారు.ఆత్మగౌరవ భారత్ ను,దుర్భేధ్య భారత్ ను తన సమర్ధ నాయకత్వం ద్వారా ఆవిష్కరిస్తున్న ప్రధాని మోదీకి,భారత సైన్యానికి మనస్ఫూర్తిగా అభినందనలు పాకిస్తాన్ ప్రేపేపిత ఉగ్రవాదులు ఏరివేతకు దిగిన భారత సైన్యానికి,ఉగ్రదాన్ని అంతమొందించేందుకు సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్న ప్రధాని నరేంద్ర మోదీ కి అండగా దేశప్రజలంతా నిలబడాల్సిన సమయమన్నారు.

## రియల్ హీరోస్ అవార్డు గ్రహీతకు ఎస్పి అభినందన..



ప్రజాపక్షం/బైంసా:గత వర్షాకాలంలో 100 డైల్ కి స్పందించి నిండు ప్రాణాలని కాపాడినందుకు జీ నెట్వర్క్ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి చేతులమీదుగా తెలంగాణ రియల్ హీరోస్ అవార్డుని అందుకున్న బైంసా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గోపినాథ్ నీ జిల్లా ఎస్పీ అభినందించారు.బుధవారం బైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డే కార్యక్రమానికి బైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులను ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.షి టీమ్ సిబ్బంది తో కొన్ని కుటుంబ కలహాల కేసులలో ఇరు పార్టీ వారికి కౌన్సెలింగ్ ఇవ్వటం జరిగింది.గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులను ఇప్పటి వరకు ఎన్ని పరిష్కారం అయ్యాయో పెండింగ్ పిర్యాదుల పురోగతిని గురించి సంబంధిత అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో అవినాష్ కుమార్ ఐపిఎస్,ఇన్స్పెక్టర్లు ,ఎస్ఐలు ,షిటీమ్ ఇంచార్జి మహిళా ఎస్ఐ ,షి టీమ్ సిబ్బంది,క్యాంప్ ఇన్చార్జిపాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో సమస్యలపై అదనపు కలెక్టరుకు ఫిర్యాదు



ప్రజాపక్షం/బైంసా:బైంసా పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం లో జిల్లా అడిషనల్ కలెక్టర్ పట్టణంలోని పలు సమస్యలపై పిర్యాదు చేయటం జరిగింది.ముఖ్యంగా బైంసా పరిధిలోని తై బజార్ వ్యవధి కాలం ముగిసిన తర్వాత కూడా 10 శాతం తో ఇంకా డబ్బులు వసూలు చేస్తూ ప్రభుత్వానికి గండి కొడుతున్నారని ఓపెన్ టెండర్ ప్రక్రియను కొనసాగించాలి తెలియజేయడం జరిగింది.అలాగే వేసవి కాలంలో ప్రజల దాహం తీర్చేందుకు చలి వేంద్రలను ఏర్పాటు చేయటం జరిగింది.ఒక,రెండు చోట్ల ఏర్పాటు చేసి బిల్లు లను లేపటం జరిగింది.పారిశుధ్య నికి సంబంధించిన ట్రాక్టర్ రిపేర్,టాయర్ లా యొక్క బిల్లులను కూడా లేపటం జరిగింది.మున్సిపల్ లో చాలా వరకు అవినీతి జరిగింది అని వీటి పై విచారణ చేపటి బాద్యులపై చర్యలు తీసుకోవాలని,కోరటం జరిగింది.మున్సిపల్ కార్యక్రమంలో మొత్తం కార్మికుల యొక్క వివరాలు ఆర్‌టీఐ ద్వారా సమాచారం కొరకు దరఖాస్తు చేసుకోవటం జరిగింది.అందులో భాగంగా సమచారం యొక్క పూర్తి వివరాలు అత్యంత అవసరం కాబట్టి తొందరగా ఇవ్వాలి అని కోరటం జరిగింది.పట్టణ అధ్యక్షుడు రావుల రాము జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుపోతుల మల్లేష్,మాజీ కౌన్సిలర్ సిందే కపిల్ రావుల పోశెటి,గాలి రాజన్న బండారి దీలీప్,కాసరోళ్ళ ప్రవీణ్,చెప్పాలి వెంకటేష్,అనిల్,బొల్చెట్టి రాజు,కార్తీక్ కార్యకర్తలు కలవడం జరిగింది.

## అంగరంగ వైభవంగా అమ్మవారి జయంతి ఉత్సవాలు





### జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్‌పాల్

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా కిసాన్ గంజ్ ఆర్యవైశ్య పట్టణ సంఘంలో నిర్వహించిన వేడుకలకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరు కాగా ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలుఅమ్మవారికి నామకరణ, డోలారోహణం, అన్నదానంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్య కుల దైవమైనా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాల్లోని ఆర్యవైశ్య సోదరీ, సోదరీమణులు జరుపుకోవడం హైందవ జాతి జీవన విధానం, సనాతన హిందూ ధర్మాన్ని రక్షించటమే అవుతుందన్నారు. వాసవి మాత ఆశీర్వాదంతో భారత్, పాకిస్తాన్ యుద్ధంలో భాత్ ఘనవిజయం సాధించాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో దేశం సుభిక్షంగా ఉండాలని,సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక పంటలు పండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నామన్నారు. కార్యక్రమ ంలో ఆర్యవైశ్య పట్టణ సంఘ పెద్దలు, భక్తులు పాల్గొన్నా రు.

## ఎస్ఐ శ్రీకాంత్‌ను అభినందించిన జిల్లా ఎస్పి జానకి షర్మిల..



ప్రజాపక్షం/సారంగాపూర్ :గత వర్షాకాలంలో 100 డయల్ కి స్పందించి నిండు ప్రాణాలని కాపాడినందుకు ఇటీవల తెలంగాణ హీరోస్ పురస్కారం అందుకున్న సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ ను జిల్లా ఎస్పీ జానకి షర్మిల అభినందించారు.విధి నిర్వహణను బాధ్యతగా చేపట్టే ఉద్యోగులకు కచ్చితంగా సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.శాఖపరమైన ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## భీమన్న ఆలయాలకు డిడిఎన్ స్కీమ్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :రాష్ట్రవ్యాప్తంగా ధూప దీప నైవేద్య పథకానికి సంబంధించి నాయక్ పోడ్ ల ఆరాధ్య దైవం భీమన్న ఆలయాలను వర్తింపజేయాలి అని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ప్రకటనలో వారు మాట్లాడుతూ నోటిఫికేషన్ లో గిరిజనుల ఆలయాలకు అని ఇస్తున్నప్పటికీ గిరిజన తెగకు చెందిన భీమన్న ఆలయాలకు ఇప్పటివరకు ధూపదీప నైవేద్యాన్ని వర్తింప చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలోని అన్ని భీమన్న ఆలయాలకు ధూపదీప నైవేద్య పథకాన్ని అమలు చేస్తూ నాయక్ పోడ్‌ల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు.లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చర్యలు చేపడతామని హెచ్చరించారు.కొన్ని గిరిజన ఆలయాలకు ధూపదీప నైవేద్యా పథకాన్ని అందిస్తూ ఇతర గిరిజన ఆలయాలపై వివక్ష చూపడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు.

## కాల్వ ఆలయ పాలకవర్గం ఆలయ చైర్మన్ గా మహేందర్ ప్రమాణస్వీకారం..



ప్రజాపక్షం/దిలావర్పూ ర్:దిలావర్పూర్ మండలంలోని కాల్వ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పాలకవర్గం బుధవారం రోజు కొలువు దీరింది .ఆలయ చైర్మన్‌గా మ హేందర్,డైరెక్టర్లుగా గుమ్ముల నరసయ్య,దాసరి శ్రీకాంత్,జాదవ్ పుష్ప,గట్టు కాశీనాథ్,నర్సారెడ్డి,శివకుమార్,పుదారి శివకుమార్,గైని దేవేందర్ రెడ్డి,సూరపు నవీన్,లక్ష్మ ణ్,సాయన్న లక్ష్మారెడ్డి,సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.దేవాదాయ శాఖ అధికారులు కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకబడిన పాలకవర్గ మండలి సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు కృషి చేయాలని,శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు చిన్ను,నాయకులు దేవేందర్ రెడ్డి,అనిల్,కృష్ణ,కాల్వ మాజీ సర్పంచ్ శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకుల్లు,రాంపూర్ మాజీ సర్పంచ్,ఆలయ ఇఒ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబలి పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన ప్రజా ట్రస్ట్ చైర్మన్

ప్రజాపక్షం/బైంసా :బైంసా పట్టణంలోని కిసాన్ గల్లీ కిసాన్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని ఈ రోజు మోహన్ రావ్ పటేల్ సందర్శించారు.వారి చేతుల మీదుగా కాసేపు ప్రజలకు అంబలి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మోహన్ రావ్ పటేల్ మాట్లాడుతూ మండుటెండల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న కిసాన్ సేవా సమితి వారి సేవ అభినందనీయం అని ఎండ తీవ్రత నుండి అంబలి ఎంతో ఉపశమనం కలిగిస్తుంది అని వారు పేర్కొన్నారు.కిసాన్ సేవా సమితి సభ్యులు మోహన్ రావ్ పటేల్ ఘనంగా శాలవతో సత్కరించారు.

# మాదక ద్రవ్యాల వినియోగంతో యువత నిర్వీర్యంగా మారుతుంది

యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సిఐ రమేష్ రెడ్డి






**ప్రజాపక్షం/ఎడపల్లి:** కల్తీ కల్లు, మాదక ద్యవ్యాల వినియోగంతో జనాలు, యువత నిర్వీర్యంగా మారుతుందని, దీంతో విచక్షణ కోల్పోయి అసాంఘిక కార్యకలాపాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం జరుగుతుందని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సీఐ రమేష్ రెడ్డి అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంతో పాటు మంగళ్ పహాడ్, కుర్నాపల్లి, జాన్కంపేట్ గ్రామాల్లో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో కల్తీకల్లు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల అనర్థాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. కల్తీ కల్లు, మాదక ద్రవ్యాలను వినియోగిస్తూ యువత నిర్వీర్యం అవుతుందన్నారు. తక్కువ డబ్బులతో ఎక్కువ కిక్కు వస్తుందని ఆశతో వీటిని వినియోగిస్తున్నారని, దీంతో చిన్న వయస్సులోనే అనారోగ్యాలకు గురై, కుటుంబాల గురించి యోచించే విచక్షణ కోల్పోవడంతో కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని అన్నారు. పలు ప్రాంతాల్లో అందిన సమాచారం సర్వేల మేరకు కల్తీ కల్లుతో పాటు గంజాయి వినియోగానికి యువత బలవుతుందని గుర్తించి తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ వారిచే ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యంగా ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజలు అనారోగ్యానికి గురైతే సదరు కుటుంబీకులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని సీఐ రమేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో పలువురు రోజువారి కూలీ చేసుకొని జీవితాలు గడుపుతున్నారని... ముఖ్యంగా నిరుపేదలు, కూలి పని చేసుకునే వారు కల్తీ కల్లు సేవనానికి, మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. అంతేగాకుండా చిన్న పిల్లలను సైతం కల్తీ కల్లుకు బానిసలుగా మారుస్తున్నారని, దీనివల్ల వాళ్ల భవిష్యత్ నాశనమవుతుందన్నారు. ప్రజలకు ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ఎక్సైజ్ శాఖతో పాటు ప్రభుత్వానికి చెందిన అన్నీ శాఖల అధికారుల సమన్వయం అవసరమని అన్నారు. అంతేగాకుండా డ్రగ్స్, కల్తీ కల్లు, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటికి సంబంధించిన సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1908కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గుప్తంగా ఉంటాయని తెలిపారు. అనంతరం మండల వైద్యాధికారి వినీత్ రెడ్డి మాట్లాడుతూ.. కల్తీ కల్లు మాదక ద్రవ్యాలు, గంజాయి వినియోగం వల్ల అనారోగ్యానికి గురవుతారన్నారు. ఎవరైతే డ్రగ్స్, కల్తీ కల్లుకు బానిసలు అవుతారో వారికి తమ డిపార్ట్మెంట్ టోల్ ఫ్రీ నంబర్ 14416 కి కాల్ చేస్తే కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం నార్కోటిక్ బ్యూరో సిఐ రమేష్ రెడ్డి ప్రజాపక్షం న్యూస్‌తో మాట్లాడుతూ.. ఏప్రిల్ 7, 8వ తేదిల్లో నిజామాబాద్ జిల్లాలో కల్తీ కల్లు వల్ల 83మంది బాధితులు ఆస్పత్రి పాలయ్యారని, అల్ప్రాజోలం కలిపిన కల్లు తాగడం వల్ల అస్వస్థతకు లోనయ్యారని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో టీజీఎన్ఏబీ కీలక నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కల్తీ కల్లుపై తెలంగాణ నార్కోటిక్ బ్యూరో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని భావించిందని, అందులో భాగంగా అవగాహన కార్యక్రమాల కోసం జిల్లా వ్యాప్తంగా 26బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. డిఎస్పి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో కలిపి ఒక్కో బృందం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. 26బృందాలు నిజామాబాద్ జిల్లాలోని 104గ్రామాలను కవర్ చేస్తాయన్నారు. ఒక్కో బృందం నాలుగు గ్రామాలను కవర్ చేస్తుందని, అవగాహన కార్యక్రమాల్లో గ్రామాల్లోని యూత్ కూడా భాగస్వామ్యం అయిందని తెలిపారు. యూత్ భాగస్వామ్యం కోసం వారికి స్పోర్ట్స్ కిట్స్ ఇవ్వడం జరిగిందని వివరించారు. గ్రామాల్లో కల్లు దుకాణాల వద్ద పోస్టర్లు అతికించి కల్తీ కల్లు వల్ల కలిగే అనర్థాలు వివరించడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, సొసైటీ ఛైర్మన్‌లు, నాయకులు, ఆశాలు, వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మహిళలు, పురుషులు, యువకులు పాల్గొన్నారు.

## ఆర్‌కె 6 గని కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** ఆర్‌కె 6 గనిలో కార్మికుడిగా పనిచేస్తున్న కల్వల సంపత్ ఇటీవల క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. వారి వైద్య ఖర్చుల కోసం కుటుంబ సభ్యులు సంపత్ రిటైర్మెంట్ సమయంలో వచ్చిన టెర్మినల్ బెనిఫిట్స్ మొత్తాన్ని ఖర్చు చేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆర్‌కె 6 గని ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రూ.1,02 ,500 విరాళాలు సేకరించారు. ఈ మొత్తాన్ని గని మేనేజర్ ఇ. తిరుపతి చేతుల మీదుగా మృతుని భార్య లతకు అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో మేనేజర్ మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి సహాయం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఉద్యోగులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ కె. శ్రీనివాస్, ఫిట్ ఇంజనీర్ ఎ. శ్యామ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ , ఎఐటియుసి నాయకులు , ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## చింతగూడ గ్రామ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో దరఖాస్తు చేసుకున్న కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామ పరిధిలోని అభ్యర్థులకు గురువారం కాగజ్‌నగర్ ఎంపిడిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని చింతగూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి కుమ్మరి హరీష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చింతగూడ గ్రామ పంచాయతీ పరిధిలో ఋణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఒబిసి, మైనార్టీ దరఖాస్తు దారులు ఉదయం 11 గంటలకు సంబంధిత సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

## మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె




**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సార్వత్రిక సమ్మెకు సంబంధించిన గోడ పత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో కార్మికులను మోసగిస్తూ 4 లేబర్ కోడ్‌లను తీసుకొస్తోందని ఆరోపించారు. కార్మిక ఐక్య పోరాటాలను ఉధృతం చేస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మెను కార్మిక వర్గం కర్తవ్యంగా భావించి, ప్రతి కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## రైతులు గుర్తింపు కార్డుల కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** కేంద్ర ప్రభుత్వం జారీచేయనున్న రైతు గుర్తింపు కార్డుల కోసం రిజిష్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి సృజన అన్నారు. సోమవారం మండలంలోని భట్టుపల్లి రైతు వేదికలో రైతుల వివరాలు నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఎఇఒ మాట్లాడుతూ పిఎం కిసాన్ పథకం డబ్బులు వచ్చే రైతులందరూ కూడా ఈ రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో వివరాలు నమోదుచేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే రైతు సంక్షేమ పథకాలు ఇక మీదట రైతు గుర్తింపు కార్డుల ద్వారానే ఇచ్చే అవకాశం ఉందన్నారు. నమోదు కార్యక్రమం ఈనెల 31 వరకు ఉంటుందని, రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్‌కు అనుసంధానమైన సెల్ ఫోన్ తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసిన ధాన్యం,దిక్కుతోచని స్థితిలో రైతులు



**ప్రజాపక్షం / మందమర్రి:** మండలంలోని సారంగపల్లి, పొన్నారం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేసినధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం అకాల వర్షానికి తడిసిపోయింది. సకాలంలో రవాణా సౌకర్యం లేకపోవడంతో కొనుగోలు కేంద్రం వద్దనే ధాన్యం ఉండిపోవడంతో రైతులకు నష్టం వాటిల్లింది. ప్రభుత్వం స్పందించి తమకు నష్టం జరగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సారంగపల్లి, పొన్నారం గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రమశక్తి అవార్డు గ్రహీతకు సన్మానం

**ప్రజాపక్షం/మందమర్రి:** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన మేడే దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మకమైన శ్రమశక్తి అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించిన ఆర్. నరేందర్‌ను మందమర్రి ఏరియా సర్వే అధికారి బి. దేశాయ్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా బి. దేశాయ్ మాట్లాడుతూ శ్రమశక్తి అవార్డు మందమర్రి ఏరియాకు రావడం అత్యంత గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జి. వెంకటేశ్వరరావు (ఎస్‌ఎస్‌ఓ), వి. నరేష్ (సర్వేయర్), ఎ. సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వాసవీమాత జయంతి వేడుకలు

**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :** వాసవి కన్యక పరమేశ్వరి జయంతి వేడుకలను ఆలయ కమిటీ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం ఆసిఫాబాద్ పట్టణంలోని వాసవి ఆలయంలో అర్చకులు రాజశేఖర్ శర్మ, శేఖర్ శర్మ, నరేష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అష్టాదశ హారతులు నిర్వహించారు. వాసవి మాత జయంతిని పురస్కరించుకొని ఆలయంలో అభిషేకాలు చేపట్టారు. అనంతరం నిర్వహించిన కుంకుమ పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం పట్టణంలోని పురవీధుల గుండా అమ్మవారి ఉత్సవ విగ్రహంతో శోభాయాత్ర నిర్వహించారు. ఆలయంలో అమ్మవారి ఉయ్యాల సేవ అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రావుల శంకర్, కార్యదర్శి వెంకన్న, కోశాధికారి మురళి, వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాత శ్రీనివాస్, కృష్ణమూర్తి, కిషోర్, ఆర్యవైశ్యులు గంధం శ్రీనివాస్, చిలివేరి వెంకటేశ్వర్, గుండా ప్రమోద్, దిలీప్, సతీష్, ఎక్కిరాల శ్రీనివాస్, పిన్న వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## 31 లోగా ఓపెన్ డిగ్రీ విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించాలి

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి స్టడి సెంటర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్‌లో అడ్మీషన్‌లు తీసుకున్న విద్యార్థులు ఈ నెల 31వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాలని కళాశాల ప్రిన్సిపల్ కె. శ్రీదేవి, కో ఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం సెమిస్టర్ 2, రెండవ సంవత్సరం సెమిస్టర్ 4, మూడవ సంవత్సరం సెమిస్టర్ 5 విద్యార్థులు ఈనెల 5 నుంచి 31వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా పరీక్ష ఫీజు చెల్లించాలని తెలిపారు. ట్యూషన్ ఫీజు చెల్లించిన విద్యార్థులకు మాత్రమే పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం 9494314314, 9160144943, 9866398678 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ఒకరికి జైలు శిక్ష (డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు)

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

ప్రజాపక్షం/ఎడపల్లి:డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష పడినట్లు ఎడపల్లి టౌన్ ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు. ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 14న నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పరిమితికి మించి మద్యం తాగి వాహనం నడపడంతో పట్టుబడిన ఎడపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. ఆ వ్యక్తిని స్థానిక పోలీసులు కోర్టులో హాజరు పర్చగా బోధన్ స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ స్టేట్ మేజిస్ట్రేట్ శేష తల్పసాయి రెండు రోజులు జైలు శిక్ష విధించారు. మద్యం తాగి వాహనాన్ని నడపడం చట్టరీత్యా నేరమని తాగి వాహనాలు నడపరాదని ఎస్సై వంశీ కృష్ణా రెడ్డి తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాపక్షం/ఎడపల్లి:సబ్ స్టేషన్లలో నెల వారి మరమ్మతుల కొరకు గాను నేడు ఎడపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఠాణాకలాన్ 33/11 కేవీ పరిధిలో గల గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో రెండు గంటల పాటు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ పేర్కొన్నారు. ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ ఫీడర్ పరిధిలో గ్రామాల్లో నేటి ఉదయం 8నుంచి పది గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు, పరిశ్రమ యాజమాన్యాలు సహకరించాలని కోరారు. ఉదయం 10 తరువాత విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. ప్రతి నెల విద్యుత్ మరమ్మతుల కొరకు విద్యుత్ సరఫరాను రెండు గంటల పాటు నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు.

## కల్తీకల్లుపై అవగాహన సదస్సులు



ప్రజాపక్షం/మాక్లూర్:తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో బుధవారం ఉదయం మాక్లూర్, గుత్ప గ్రామాలలో, అలాగే సాయంత్రం మాణిక్‌బండార్, ఒడ్యాట్‌పల్లి గ్రామాలలో మాదకద్రవ్యాలు, కల్తీకల్లుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముందుగా మండల కేంద్రం మాక్లూర్‌లో ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా యార్కోటిక్స్ డిఎస్‌పి ఎన్.బుచ్చయ్య హాజరై ప్రసంగించారు. డ్రగ్స్, కల్తీకల్లు విషయంలో 1908కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు సైతం కల్తీకల్లుపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్, ఎంపిడిఒ లక్ష్మారెడ్డి, స్పెషల్ ఆఫీసర్,గ్రామకార్యదర్శులు గ్రామ సమాఖ్యమహిళా సభ్యులు, స్తానిక పోలీసు సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు టియుసిఐ విప్లవ నివాళి



ప్రజాపక్షం/నిజామాబాద్‌అర్బన్:భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మట్టి లాంటి మనుషులను మరఫిరంగులుగా చేసి బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన విప్లవ వీరుడు కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు అని టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ అన్నారు. బుధవారం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటి ఆద్వర్యంలో కోటగల్లిలో అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అటవీ భూములపై ఆదివాసిలకే హక్కులు ఉండాలని, విదేశీ, పరాయి పెత్తనాలను ధిక్కరించిన ధీశాలి అన్నారు. ఆదివాసీ, గిరిజనుల హక్కులను కాలరాస్తున్న నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను అల్లూరి స్ఫూర్తితో ప్రతిఘటించాలన్నారు. దోపిడి పీడనలు లేని సమసమాజం కోసం, మతోన్మాదానికి, సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే అల్లూరికి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా ఉపాద్యక్షులు ఎం. వెంకన్న, డి. రాజేశ్వర్, జిల్లా నాయకులు లింగం, లక్ష్మ ణ్, రాజేశ్వర్, లక్ష్మి నారాయణ, గంగాధర్, అన్వర్, మల్లేశ్, మోహన్, దేవిదాస్, విశ్వనాథ్, ధర్మపురి, రమేష్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీకల్లు తాగవద్దు.. ప్రాణాలమీదికి తెచ్చుకోవద్దు... డిఎస్‌పి



ప్రజాపక్షం / నందిపేట్ :నందిపేట్ మండలంలో పలు గ్రామాలలో ఆడ మగ తేడా లేకుండా సామాన్యులు కల్తీ కల్లు తాగి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని దీనిని తాగవద్దని తెలంగాణ రాష్ట్ర నార్కో టిక్ యాంటీ బ్యూరో డిఎస్‌పి శివం నాయుడు పిలుపునిచ్చారు. బుధవారం నందిపేట్, అయిలాపూర్, ఖుదావన్‌పూర్, డొంకేశ్వర్ గ్రామాలలో కల్తీ కల్లుపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కల్తీ కల్లు వల్ల ఎన్నో అనర్థాలు వస్తాయని, అందరు గుర్తించాలని అన్నారు. దీని వల్ల ప్రాణాంతక వ్యాధులు వస్తాయని కుటుంబ సభ్యులు గుర్తించాలని చెప్పారు. ఇందులో వాడే అల్పజొలం మత్తు మందు కాస్త ఎక్కువ వాడిన ఆసుపత్రి పాలవుతున్నారని తెలుసుకోవాలన్నారు. ఈ కల్లు వల్ల నరాల బలహీనత, చిన్న వయసులో వృద్ధాప్యం వచ్చినట్టు కనిపిస్తారని నందిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రవీణ్ వివరించారు. నిజామాబాద్ ఎస్ఐ సిందు, నందిపేట్ ఎస్ఐ చిరంజీవి తమ ధోరణిలో కల్తీ కల్లు గురించి, అనర్థాల గురించి వివరించారు. ఈ సదస్సులో గ్రామ ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రనగర్‌లో విద్యుత్ భద్రత వారోత్సవాలు



ప్రజాపక్షం/నందిపేట్:జిల్లా వ్యాప్తంగా ఈనెల ఒకటి నుంచి విద్యుత్ భద్రత వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. బుధవారం నందిపేట్ మండలంలోని ఆంధ్రనగర్ గ్రామంలో ముగి ంపు ఉత్సవాలు జరిగాయి. వి ద్యుత్ పనులు చేసేటప్పుడు అం దరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్ఈ రవిందర్ ఎలక్ట్రిషియన్‌లకు సూచించారు. చాలా గ్రామాలలో విద్యుత్ పనులు చేసేవారు అశ్రద్ధ చేస్తారని, అది మంచిది కాదని, అధికారుల సూచనల మేరకు పనులు చేయాలని స్వంత నిర్ణయాలు తీసుకుంటే ప్రమాదాలు జరుగుతాయని గుర్తించాలన్నారు. కార్యక్రమానికి పలువురు రైతులు వచ్చారు. అధికారులు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిఈఈ శ్రీనివాస్, ఏడిఈ అశోక్, చంద్రశేఖర్, నందిపేట్, నవీపేట్, మాక్లూర్ మండల విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## 37స్కూళ్లకు కొత్త వంట పాత్రలు పంపిణీ



ప్రజాపక్షం/ఎడపల్లి:గవర్నమెంట్ స్కూళ్లలో మధ్యాహ్న భోజనం వండే కిచెన్లకు కొత్త సామాగ్రి వచ్చింది. ఏళ్ల తరబడి పాత వంట పాత్రల్లోనే వండుతుండటంతో అవి ఇప్పటికే అరిగిపోవడమేగాక సొట్లు పడ్డాయి. గిన్నెలు, గంజజులు పలుచగా ఉండటం వల్ల కూరలు, అన్నం మాడిపోతున్నాయి మిడ్ డే కార్మికులు చెప్పారు. అంతేగాక వాటిలో వండిన వంట కూడా రుచిగా ఉండటం లేదనే మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహకులు చాలా కాలంగా చెప్తున్నారు. ఈ క్రమంలోనే నిజామాబాద్ జిల్లాలోని స్కూళ్లకు వంట పాత్రలు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈక్రమంలో నిజామాబాద్ జిల్లాలో వంట పాత్ర కొనుగోలుకు టెండర్ నోటిఫికేషన్ ఇవ్వగా అవి ఇప్పుడు పంపిణికి సిద్ధమయ్యాయి. ఈ మేరకు నిజామాబాద్ జిల్లాలోని 983స్కూళ్లకు వంట పాత్రలు మంజూరు కాగా ఎడపల్లి ఎంఈఓ కార్యాలయం సిబ్బంది లిస్ట్ ఆధారంగా ఎడపల్లి మండలంలోని 37స్కూళ్లకు వంట పాత్రలను పంపిణీ చేశారు. ఇందులో అన్నం, కర్రీ, సాంబార్ వండటానికి పెద్ద గిన్నెలు, వడ్డించడానికి స్టీల్ బేసిన్లు, ఇంగ్రీడియెంట్స్ కు స్టీల్ కంటైనర్లు కర్రీ వడ్డించడానికి స్టీల్ బకెట్లు, అన్నం, కర్రీ వడ్డించడానికి స్టీల్ స్పూన్లు, అన్నం వడ్డించడానికి ఉపయోగించే కబ్ గిర్లు ఉన్నాయి.

## బాన్సువాడలో ఘనంగా వాసవీ మాత జన్మదినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/బాన్సువాడ:బాన్సువాడ పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆద్వర్యంలో వాసవి మాత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీనివాస్ శర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారికి కుంకుమార్చన, పంచామృతంతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు , ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో భీమ్‌గల్ వాసులు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:భీమ్‌గల్ గ్రామం నుండి తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులు బుధవారం శ్రీవారి సేవ కార్యక్రమానికి శ్రీవెంకటేశ్వర సేవ మండలి 7రోజుల స్లాట్ టీటీడీ నుండి పొంది వివిధ సేవ కార్యక్రమంలో డ్యూటీలు వేయటం జరిగిందని టీమ్ లీడర్ దప్పు దిలీప్ తెలిపారు. ఈ సేవ చేసుకునే అదృష్టం కలిగించినందుకు సంతోషిస్తున్నామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో శ్రీవారి సేవకులు బుర్ర శ్రీనివాస్‌గడ్, దుంపల నరేష్, సుఖేష్, మాముళ్ల శ్రీనివాస్, భూషణ్, శ్రీమాన్, కృష్ణ ఉన్నారు.

## డిఇఒకు సన్మానం



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులతో విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ యోగితారాణా ఆధ్వర్యంలో ఎంసిహెచ్‌ఆర్‌డిలో నిర్వహించిన మూడు రోజుల సమావేశంలో జిల్లా విద్యాధికారి అశోక్‌కుమార్, ట్రేనింగ్‌లో మూడు విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పురస్కారాలు అందుకున్న సందర్భంగాడిఇఒఅశోక్‌కుమార్‌ను ఆయన స్వగృహంలోబిసిటియు పక్షాన శాలువ పూలబుకెతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోబిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ, అసోసియేటెడ్ అధ్యక్షులు మోహన్, గౌరవ అధ్యక్షుడు, కోశాధికారి రాజు, గౌరవ సలహాదారులు రమణస్వామి, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనే సం జీవ్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన బస్సు.. వ్యక్తి మృతి

ప్రజాపక్షం/ఎడపల్లి:ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనంను బస్సు ఢీ కొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్ర గాయాలై మృతి చెందిన ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులోని అలీసాగర్ లిఫ్ట్ వద్ద మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ నుంచి బోధన్ వైపు వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఎడపల్లి నుంచి జాన్కంపేట్ వైపు వెళ్తున్న బైక్ ను ఢీ కొట్టడంతో బైక్ పై ఉన్న జాన్కంపేట్ గ్రామానికి చెందిన పిట్ల గంగాధర్(55) అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో గాయపడ్డ క్షతగాత్రున్ని హుటాహుటిన 108లో నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన లావణ్య ట్రావెల్స్ బస్సును పోలీస్ స్టేషన్ కు తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భూ భారతి చట్టం తో భూ సమస్యల పరిష్కారం:కలెక్టర్

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో గ్రామాలలో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండలంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు,ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కోర్టు కేసులు, కుటుంబ వివాదాలు మినహాయించి మిగిలిన అన్ని రకాల భూ సమస్యలకు భూ భారతి చట్టం పరిష్కారం చూపుతుందని అన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశ



పెట్టిందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం పట్ల సామాజిక మాధ్యమాలలో విష ప్రచారాలు, తప్పుడు వీడియోలను సర్క్యులేట్ చేస్తున్నారని, వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. గతంలో ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్తాన్ దేశానికి 13 రోజుల వ్యవధిలో గుణపాఠం నేర్పించి 93 వేల పాక్ ఆర్మీని స్వాధీనం చేసుకుని ప్రత్యేకంగా బంగ్లాదేశ్ దేశాన్ని సృష్టించామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రస్తుత యుద్ధ వాతావరణం ఉన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు.

పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, తహసీల్దార్ రామచందర్ రావు,రైతులు, ప్రజాప్రతినిధులు ,వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణ మహోత్సవంలో చల్మెడ



**ప్రజాపక్షం/ కోనరావుపేట:**రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామంలో శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ 25వ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నర్సింహా రావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మల్యాల దేవయ్య, చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ వంశీకృష్ణ, మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, పర్శరాములు, శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రంలోని శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ నృసింహ నవరాత్రోత్సవములు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం భక్తులు భారీ సంఖ్యలో ఉత్సవాలకు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా పట్టణంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం వేడుకలకు హాజరైన భక్తులకు చల్లటి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆలయ ఈవో శ్రీనివాస్, ఆలయ చైర్మన్ రవీందర్, ధర్మకర్తలు సాయి కిరణ్, పోచ్చన్న, వెంకటేష్, శ్రీధర్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు రంగు లక్ష్మి నరహరి, రంగ హరినాథ్, పప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం చేసేందుకే భూభారతి

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** రైతులకు న్యాయం చేసేందుకే భూభారతిని తీసుకురావడం జరిగిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు స్పష్టం చేశారు. సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో బుధవారం భూ భారతి పై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో పలు శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు.అనంతరం పెద్దపల్లి నియోజకవర్గంలోని గీతా కార్మికులకు కాటమయ్య కిట్ల ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అలాగే వివిధ గ్రామాలకు చెందిన 52 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు అరవై లక్షల ముప్పై రెండు వేల రూపాయల విలువ గల చెక్కులను అలాగే 152 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్దిదారులకు 44, లక్షల 36 వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకు లతో కలిసి పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపోయిన రైతులను ఆదుకునేందుకు కొత్తగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందన్నారు. భూమి రికార్డులు, రిజిస్ట్రేషన్లు పూర్తి పారదర్శకంగా ఈ చట్టం ద్వారా చేసుకోవచ్చన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ పరిష్కార మార్గాలు ఉంటాయని తెలిపారు. ఎంతోమంది రిటైర్డ్ ఉన్నతాధికారులు, అనుభవజ్ఞులతో సుదీర్ఘ కాలం పాటు చర్చలు జరిపి భూభారతి ని తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. గీత కార్మికుల సంక్షేమం, వారి రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య కిట్లను అందజేస్తుందని చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, తహసిల్దార్, ఎక్సైజ్ అధికారులు, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ లీడర్లు సాయిరి మహేందర్, సారయ్య గౌడ్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష్ణ, దామోదర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అందాల పోటీలకు ఉన్న నిధులు విద్యార్థుల చదువులకు లేవా?

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:**అందాల పోటీలకు ఉన్న నిధులు విద్యార్థుల చదువులకు లేవా అని అందాల పోటీలపై సియం కి సమీక్షించే సమయం ఉందని కానీ విద్యార్థుల పరీక్షల నిర్వహణపై సమీక్షించే సమయం లేకుండా పోయిందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి విమర్శించారు. బుధవారం సుభాష్ నగర్ కార్మిక భవనంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదల లేక కళాశాలల పరీక్షలు నిర్వహించలేక డిగ్రీ పరీక్షలు వాయిదా పడు




తున్న విద్యార్థులు జీవితాలతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్, కార్యదర్శి మంద అనిల్ కుమార్, ఉపాధ్యాక్షులు మల్యాల శ్రీజ, పెండెల ఆదిత్య, జిల్లా కమిటీ సభ్యులు పాటి ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**ప్రజాపక్షం/చిగురుమామిడి:**రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని, ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో ఈ జాబితాను రూపొందించడంలో ఆంతర్యం ఏమిటని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరు ల సమావేశంలో మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు లేని వారికి, కిరాయి గృహాల్లో ఉన్నవారికి కాకుండా ఇందిరమ్మ కమిటీల పేరుతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు అనుకూలంగా ఉన్న వారికే ఇల్లు మంజూరు చేస్తున్నారన్నారు. అర్హులైన లబ్దిదారులను పక్కన పెడుతున్నారని వాపోయారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు మండలంలో కాంగ్రెస్ నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారని సోషల్ మీడియా గ్రూపులలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే పోస్టులు పెడుతున్నారని, హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తక్షణమే స్పందించి మండలంలో అర్హులైన లబ్దిదారులకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. అర్హుల ఎంపికలో



అధికారులను బలి పశువులను చేయకుండా పూర్తి పారదర్శకతను పాటించాలని డిమాండ్ చేశారు. మొదటి విడతలో ఎంపికైన గునుకులపల్లె గ్రామపంచాయతీలో ఏఈ సమక్షంలో ముగ్గుపోసిన ఇంటికి బిల్లు రాకుండా అడ్డుకుంటున్నారని, 400 చదరపు అడుగుల నుంచి 600 వరకు ఉండాలనే నిబంధనను తొలగించాలని ఆయన కోరారు. నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మ ంజూరు చేయకపోతే ఎంపిడివో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మా మిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ రమణారెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పెనుకుల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి పెసరి రాజేశం పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**ప్రజాపక్షం/కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామంలో శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలలో ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/ముస్తాబాద్:** ముస్తాబాద్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోతుగల్ పరిధిలో గల అవునూరు, గూడెం, ఆరోగ్య ఉప కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్. రజిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో హాజరు రికార్డులను, మందుల రికార్డులను పరిశీలించి వైద్య అధికారులతో సిబ్బందితో కేంద్ర ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. గర్భవతుల నమోదు రికార్డులను, వ్యాధి నిరోధక రికార్డులను, గర్భవతుల చెకప్‌ల రికార్డులను పరిశీలించి సాధారణ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేటట్లు ప్రోత్సాహించాలని ఆశాలకు సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పివోఎంహెచ్ ఎన్ డాక్టర్ అంజలి, ఆల్ఫ్రెడ్, డిఐవో డా. సంపత్ కుమార్, లింగన్నపేట వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా సహస్ర కలశాభిషేకం

**ప్రజాపక్షం /ధర్మపురి:**ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానంలో శ్రీ నృసింహ నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. కార్యక్రమంలో 5వ రోజు బుధవారం ఉదయం 6గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారికి పురుషసూక్త, శ్రీ సూక్త, కల్పోక్త, న్యాసక పూర్వక షోడశ ఉపచార పూజ, సహస్రనామార్చన, పంచోపనిషత్తులతో రుద్రాభిషేకం పూజలతో సహస్ర కలశాభిషేకం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, ఈవో సంకటాల శ్రీనివాస్, దేవస్థానం అధ్యక్షులు జక్కు రవీందర్, దర్మకర్తలు , మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మ ణ్, ఆలయ మాజీ చైర్మన్ ఎస్. దినేష్, వేదపండితులు , సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ ఏ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యా ముస్లింలపై దృష్టి సారించాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్:**మండల వ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ బంగ్లాదేశ్ మయన్మార్ రోహింగ్యా ముస్లింలను గుర్తించి స్వదేశాలకు పంపించేలా దృష్టిసారించాలని కోరుతూ బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ వీర్ సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లోని యాత్రికులపై జరిగిన మారణ హోమంతో పాకిస్తాన్ బంగ్లాదేశ్ మయన్మార్‌కు చెందిన ముస్లింలపై కేంద్ర ప్రభుత్వం దేశాన్ని విడిచి వెళ్లాలని ఆదేశించిందని అలాంటి వారు మండలంలో ఎక్కడ ఉన్న గుర్తించి స్వదేశాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బిజెవైఎం మండల అధ్యక్షుడు నాగరాజు, ఓబిసి మండల అధ్యక్షుడు శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం నర్సారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సత్తక్క, బిజెపి నాయకులు తదితరులున్నారు.

## ఆపరేషన్ సిందూర్ విజయంపై బిజెపి శ్రేణుల హర్షం

**ప్రజాపక్షం /ముస్తాబాద్ :** పహల్గాంలో ఉగ్రవాదుల పైశాచిక చర్యకు భారత్ సైన్యం దీటైన స్పందనకు శ్రీకారం చుట్టిందని, పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్‌తో మెరుపు దాడులు చేసి దేశ సత్తా చాటిన ఇండియన్ ఆర్మీకి ప్రధానమంత్రి మోదీ దార్శనిక నాయకత్వానికి సెల్యూట్ చేస్తూ ముస్తాబాద్ బిజెపి మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి ఆధ్వర్యంలో బుధవారం వివేకానంద చౌరస్తాలో పటాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు , జిల్లా కార్యదర్శి , కిసాన్ మోర్చా , ఉపాధ్యాక్షుడు, ఒబిసి జిల్లా ఉపాధ్యాక్షులు, తదితరులు ఉన్నారు.